


## 'ప్రస్తుతం'లో

వాళ్ళు బాగానే వుండేవాళ్ళు
నవ్వేవాళ్ళు
పలకరించుకునేవాళ్ళు
భుజాల ద చేతులు వేసుకుని
నడిచేవాళ్ళు

కాన్నీ గతాన్ని కెలుక్కున్నారు. అంతే!

ఏదో జరిగింది అంతా తలక్రిందులై పోయింది. చప్పన ముఖాలు చూసుకున్నారు. వాళ్ళలో శత్రు ముఖాల గుంపులు. "ఈదేశానిది నా మతం" "కాదు, కాదు నా మతం," అరుస్తున్నారు; వాదిస్తున్నారు. మతం కోసం జిహాద్ జాతి కోసం ఆత్మబలి. వాళ్ళ కన్నుల్లో వ్యాపిస్తున్న ఉన్మాదపు ఎరుపు జీరలు. సముద్రపు ఉపరితం మీద అలల పిచ్చిగంతులు. ఎవరి మతం వాళ్ళది. ఎవరి వాదన వాళ్ళది. ఎవరి కోణం వాళ్ళది. ఈ కోణం నుంచీ చూడు; అది పులి ఆ కోణం నుంచీ చూడు; అది పిల్లి!

మతాలూ వంశాలూ సంస్కృతీ వారసత్వాలూ మనిషి చూపుల్లో ఒక కృతకమైన కోణాన్ని కల్పించి జీవితానికి పరిధి కల్పిస్తాయి. అంతే... తాను మునిగిందే గంగ అని మురిసిపోతాడు మనిషి. కూపస్థమండూకపు బెక బెకల్తో విశ్వ రహస్యాన్ని కొలిచి పారేశానని విర్రవీగుతాడు మనిషి.

వాళ్ళు ఎంత అరిచినా భూమి బద్దలు కాలేదు. ఎంత మొరిగినా చుక్కలు నేలపై రాలలేదు.

ఇలా ఎంత సేపని అరుస్తూ వాదిస్తూ నిల బడడం? కానీ తాము రక్షించకపోతే ఆ దేవుళ్ళ గతీ ప్రవక్తలగతీ ఏం కాను పాపం అని వాళ్ళల్లో ఆలోచన.

అప్పుడొచ్చాడు వాళ్ళ మధ్యకు ఒక పండు ముసలి.

"నేను చెప్తాను మీ వాదనలకు తీర్పు" అన్నాడు.

'ఎలా? ఎలా చెప్తాడు తీర్పు? ఎవరి వైపు చెప్తాడు? ఒకరి పక్షం వైపు మాట్లాడితే మరో పక్షం ఊరుకుంటుందా? ఈ ముసిలోని తొక్క చీల్చి డోలు కట్టరా? కండరాల్ని ఊడబెరికి కాకులకూ గద్దలకూ వెయ్యరా? ఎంత ధైర్యం ఈ ముసిలోనికి; ఇలా ఈ గుంపు నోట్లో తల పెట్టడానికి' అనుకుని అంతా ఆశ్చర్యంగా చూస్తున్నారు; మాటల దుడ్డుకర్రలు కిందికి దించి.

"కానీ ఒక షరతు" అన్నాడా ముసలి మనిషి వాళ్ళ నిశ్శబ్దాన్ని ఆసరాగా తీసుకుని.

"ఏమిటా షరతు?" అని అడిగారు.

"ఎవరి మతం గొప్పదో, ఏ మతానికి ఈ దేశం మీద వారసత్వపు అధికారం వుందో తెలుసుకోవాలని మీకుంటే..." అంటూ అర్థాంతరంగా ఆపాడు.

"ఉంది. ఉంది. మేం ఏం చెయ్యాలో చెప్పండి. కానీ అసలు మీ మతం ఏదో మాకు తెలిస్తే మాలో ఒక పక్షం వాళ్ళకి మీ తీర్పు వినే అవసరమే వుండదు కదా!" అంది గుంపు.

"నాది ఏ మతమో మీకు నేను చెప్పను. కానీ ఈ దేశం మీద ఏ మతానికి అధికారం వుందో మాత్రం నాకు బాగా తెలుసు"

"అయితే ఆలస్యమెందుకు? చెప్పెయ్యండి" అంది గుంపు.

"చెబితే మీలో ఒక వర్గం నన్ను హత్య చెయ్యకుండా వదుల్తారా?" అన్నాడు తెలివిగా నవ్వి.

"మరి ఇందాకా మీరే కదా అన్నది తీర్పు చెబుతానని?" ముఖం మీద మతం రాసి వుండదని తెలిసీ, ఆ ముసలి వాని ముఖంలోకి పరిశీలనగా చూస్తూ అతని మతమేదో తెలుసుకోవాలనే తీవ్ర ప్రయత్నం కొనసాగిస్తూనే వున్నారు వాళ్ళు.


"నిజమే! అన్నాను. కానీ నా జాగ్రత్త నేనూ తీసుకోవాలి కదా! అందుకే షరతు కూడా పెట్టాను' అన్నాడు.

"సరే! ఏమిటా షరతు?" అని అడిగారు.

అతడు మరింత ముడతలు పడిపోయిన తన ముఖంతో నవ్వి అన్నాడు – "మీరంతా తోడేళ్ళుగా మారిపోవాలి"

"తోడేళ్ళుగానా?"

వాళ్ళ మస్తిష్కపు పొరల కింద తరతరాలుగా తయారవుతున్న నల్లని జ్ఞాపకాల కంతి పేతేల్‌మని




పగిలి తోడేలు ఆకారం దాల్చింది.

తోడేళ్ళు తోడేళ్ళు
గుంపుల గుంపుల తోడేళ్ళు!
మనుషులు కారు తోడేళ్ళు!!
కళ్ళల్లో నిన్నటి చూపులు!
మాటలలో పాచి మరకలు!
మనసులలో పాత కక్షలు!
వాళ్ళ ఊపిరి తిత్తుల్లో నిన్న పీల్చిన గాలులే!!

ముసలి మనిషి నవ్వాడు. నవ్వేటప్పుడు అతని ముఖంలోని ముడతలు నల్లటి పెచ్చుల్లారాలిప డ్డాయి వికారంగా.

''రండి నా వెంట'' అని వెనక్కి వెనక్కి పరుగెత్తాడు వీపుతో.

పరుగెత్తుతూ అనుసరించాయి తోడేళ్ళు. వాటి నెత్తుటి నాల్కలపై దౌడు తీసే క్రూరత్వం!

ముసలివాడు స్మశానంలోకి వచ్చి ఆగిపోయాడు, రొప్పుతూ. ఏదో పట్టరాని దాహంతో ఆ తృప్తితో మూల్గుతూ గంతులేసే తోడేళ్ళ తొందర్లు.

"కానియ్యండి'' అన్నాడు. అన్నాడు ఒక పాత సమాధిని చూపి.అతని ముఖానికి కరచుకున్న ఎండిపోయిన ముడుతలు ప్రాణం వచ్చినట్లు కదుల్తున్నాయి అసహ్యంగా.

మట్టిని పంజాల్తో చీల్చి సమాధి రాళ్ళను పెళ్ళగించి నిన్నను తవ్వి తీసే తోడేళ్ళు! గాల్లో వ్యాపించే దుర్గంధం! ఎన్నెన్నో చచ్చిపోయిన క్షణాల గుట్టలు ఆ గోరీ కింద.

ఒక్క గడిచిపోయిన క్షణం చాలు; ప్రవాహాన్ని కాటేసి హత్య చెయ్యడానికి.

ప్రస్తుతాన్ని హత్య చేసిన మనుషులు.

గతాన్ని తవ్వి తలకెత్తుకుంటున్న తోడేళ్ళు.

xxx

పంతొమ్మిదో శతాబ్దపు లోతులో ఖంగు మంటూ తగిలింది ఒక వస్తువు. ఉక్కు గోర్లతో వెలికి తీసి నాలుకతో నాకేశాయి మట్టి కొట్టుకు పోయిన ఆ వస్తువుని. జిగాల్‌మంటూ మెరిసింది ఒక కిరీటం. అది విక్టోరియా మహారాణిగారి కిరీటం.

ఆ ముసలి మనిషి ఒక ప్రీస్టుగా మారిపోయి నవ్వుతున్నాడు. విజయ గర్వంతో తోడేళ్ళలో ఒక వర్గం చీలి ఉత్సాహోద్వేగాల్తో ఊళలు వేశాయి – మాది మాది ఈ దేశం. మేం పరిపాలించాం' అంటూ! అనంగీకారంగా గుర్రుమన్నాయి మిగతా తోడేళ్ళు.

''ఈ రైళ్ళు మావి. తంతి తపాలా వ్యవస్థ మాది. శాస్త్ర విజ్ఞానం మాది'

'తుపాకి నాగరికత కూడా విదే' అంటూ గొణుక్కుంది. తుప్పు పట్టిన ఒక పాత కత్తి.

బాల్య వివాహాలు తప్పన్నాం. వితంతు వివాహాలు రైటన్నా సతీ సహగమనం నిషేధించాం. ఈదేశపు సంస్కృతీ వారసత్వం మాది'

'దోపిడీ వారసత్వం కూడా వీదే' తవ్వి తీసిన మట్టి కుప్పలోంచీ ధ్వంసమైన మగ్గం కిర్రుమంది. నరకబడిన చేతి వ్రేళ్ళు, గుత్తులు గుత్తులుగా వేలాడాయి వాళ్ళ విజయ గర్వపు ముఖాలపైకి.

తమ మెదళ్ళపై ఎంతో ఎంతో తెలివిగా గీసుకున్న కుటిలా కుతంత్రాల ప్లానుల్ని పురుగులు తినేసిపోతే తమ జాత్యహంకారాన్ని ఇంకా ఇంకా పలవరిస్తూనే వున్నాయి బ్రిటిష్ గవర్నర్ల కంకాళాలు.

డయ్యర్ బుర్రలోంచీ ధాం అంటూ పేలిన ఒక్క ఆలోచన దెబ్బకి వందలు వందలు రాలిపడ్డ రక్తసిక్త శరీరాల భయవిహ్వాల జుగుప్స దృశ్యం మళ్ళీ ఆ మన్నులో కదలాడింది.

గుడ్డు లోంచీ బైటపడి స్వేచ్ఛ పీల్చుకుంటున్న ఆ పక్షిపిల్ల తడియారని రెక్కల్ని ఈకలు ఈకలుగా పెరికి పారేసిన క్రూరత్వం; సరిహద్దుల పొడవునా శవాలకంచె మొలిపిస్తే – దాన్ని తవ్వి చూసుకుని గుర్రుమంటున్న తోడేళ్ళు.

కాలం విడిచిన కుబుసాన్ని మళ్ళీ మరోసారి తొడుక్కొని వెనకటి యుద్ధాల్లోకి గెంత జూసే వున్నారులు.

పదహైదవ శతాబ్దపు లోతుల్లో బైటపడ్డ పోర్చుగీసు పుర్రె! దాని చుట్టు పక్కల వందల వందల హతుల పుర్రెలు!

''ఎవరు మిమ్మల్ని చంపింది' అని అడిగాయి తోడేళ్ళు

''నేనే'' అంది పోర్చుగీసు పుర్రె.

"నీ పేరేమిటి?"

'అల్బూకర్క్'' అంది.

"అయితే నువ్వే నువ్వే చంపింది మా మతం వాళ్ళని'' అంటూ కేకలు వేశాయి తోడేళ్ళు.

'అవును. నేనే' అంటూ నవ్వింది పుర్రె. కండ ఊడిన దవడ ఎముకల్ని టకటకలాడించి శబ్దం చేసి.

"ఎందుకు? ఎందుకు చంపావు, స్త్రీలనీ, పసిపిల్లల్నీ కూడా వదలకుండా''

"మత వ్యాప్తి కోసం! ఎంతమందిని మా మతంలోకి మారిస్తే అంత పదిలంగా వుంటుందని నమ్మాను స్వర్గరాజ్యంలో నా స్థానం."

చప్పన మారిపోయింది దాని గొంతు –"కానీ, అంతా మోసం. ఎంతమందిని భయపెట్టి చేర్చుకున్నానో నా మతంలోకి. తీరా చచ్చిపోయాక చూస్తే స్వర్గంలో కాదుగదా, కనీసం ఇంత దుమ్ములో కూడా చోటు దొరకలేదు నాకు'' అంటూ వెక్కి వెక్కి ఏడ్చింది గాల్లో వేలాడుతూ అల్బూకర్క స్పిరిట్.

"చంపింది చాలక పైగా పశ్చాత్తాపం ఒకటి వీనికి. ముక్కలు చెయ్యండి వీన్ని'' అంటూ పుర్రె పైకి ఎగిరి దూకాయి తోడేళ్ళు. చెక్కని పెళ్ళు పెళ్ళుగా చీల్చేసినట్లు ముక్కలుగా చేసి పోగులుపెట్టాయి పుర్రెని.

గోరీని మరింత లోతుకు తవ్వడానికి సిద్ధపడ్డాయి తోడేళ్ళు.

''ఇంక తవ్వడానికి వీల్లేదు'' అన్నాడు ప్రీస్టుగా మారిన ముసలి.

''ఊహు. మేం ఆగం. మేం తవ్వుతాం. మాకు ఇంకా ఏదో సింహాసనపు వాసన తగులుతోంది కింద.''

ప్రీస్టు ఎంతో అభిమానంతో హత్తుకున్నాడు, బెంగాల్ ఆకలి చావుల్తో తయారైన విక్టోరియా రాణి కిరీటాన్ని! ఇంకా ఇంకా తవ్వితే ఎవరి రాజ్యాధికారం బైటపడి తన వారసత్వపు హక్కు భగ్నమైపోతుందో అన్న భయం అతనిలో.

xxx

తోడేళ్ళు తవ్వుతున్నాయి, ప్రీస్టు చుట్టూ చేరిన తోడేళ్ళు ఆసక్తి చూపించకుండా నిలబడి వుంటే!

బైటపడే శిథిలాన్ని ముచ్చుస్తూ గరగరమంటూ పీకుతున్నాయి గోరీ కింద మన్నుని.

వాటి ఉక్కు గోర్ల కింద కటకటా శబ్దం.

మట్టిలోంచీ బైటికి ఊడబెరికితే – నెమలి సింహాసనం!

"మాది మాది. ఈ దేశం మా మతానిది!' అని ఉత్సాహంతో ఊళలు పెట్టాయి ఆ మరో వర్గం తోడేళ్ళు. ప్రీస్ట్ ముఖంలోంచీ ముల్లా ముఖంలోకి మారిపొయ్యాడు పండు ముసలి. గర్వంతో మెరిసిపోతోంది అతని ముఖం.

"కమ్మరులూ, కుమ్మరులూ, దూదేకుల వృత్తుల వాళ్ళూ, రండో రండి. తాడితులారా! పీడితులారా!

మా ప్రవక్త మతంలో చేరండి. సర్వ మానవ సమానత్వం!!" అంటూ అరిచాడు.

''సర్వమానవ సమానత్వం! ఎవరికి? మీ మతం పుచ్చుకున్న! వాళ్ళకి మాత్రమేనా?' అని గొణుక్కుంది ఒక తెగిపోయిన పిలక తన కపాలాన్ని వెదుక్కుంటూ.

తవ్వుతున్నారు.

భూస్థాపితమైన కాలాన్ని తవ్వి తీసిన మట్టిలో

–

సోమనాథ దేవాలయం వైపు పరుగెత్తే అశ్వకం కాళాల డెక్కల చప్పుడు.

స్వయంభూలింగం నిర్లిప్తత.

కళ్ళు బైర్లు కమ్మే ధన, కనకరాశుల చీకటి జిలుగుల మధ్య వేలాది మంది వధ.

రాజ్యాధికారపు మతోన్మాదపు హోరులోకి రొద పెడుతూ పారిన నెత్తుటేర్లు!

మళ్ళీ మళ్ళీ మూచ్యాస్తున్నాయి;

మరిన్ని శతాబ్దాల అడుక్కి తోడబోయే తోడేళ్ళ వర్గం.

''వద్దు. వద్దు. ఇంక అవసరం లేదు. ఇంకా ఎందుకు తవ్వడం; ఈ నెమలి సింహాసనం వుండగా'' అన్నాడు ఆత్రంగా ముల్లా.

" లేదు. లేదు. మేం ఒప్పకోం మీ మతాధికారాన్ని. ఇంకా ఇంకా తవ్వుతాం. మాకు ఏదో రాజదండపు వాసన వేస్తోంది కింద" అన్నట్టు గుర్రుమన్నాయి తోడేళ్ళు.

కంపించే నెమలి సింహాసనాన్ని గట్టిగా కౌగలించుకున్నాడు ముల్లా.

xxx

డొక్కలెగరేసి ఒగర్చుకుంటూ తవ్వుతున్నాయి తోడేళ్ళు; ముల్లా చుట్టూ మూగిన తోడేళ్ళు నిరసనగా చూస్తుంటే.

చెట్టును నరికేస్తే భూమిలోపలే మిగిలిపోయిన నిర్జీవపు వేరులా తొంగిచూసిన రాజదండం!

'మాది. మాది. ఈ దేశం మాది. మా మతానిది' అని సంభ్రమంగా కూతలు పెట్టాయి తోడేళ్ళు. పండు ముసలి ముఖం ముల్లా నుంచీ పురోహితునిగా మారిపోయింది. యజ్ఞగుండంలా వెలిగిపోతోంది అతని ముఖం!

'ఆత్మవత్ సర్వ భూతాని' అంటూ అరిచాడు. ఆ అరుపును నమ్మలేనట్లు శ్రామికుల కపాలాలు టపటప కొట్టుకున్నాయి.

రాజదండానికి చిక్కుపడిన జంధ్యం పోగుల గుసగుసలు.

తల ఊయిస్తున్న రాజదండం.

కులాల చీడలు

సామంతుల పీడలు

కాయకష్టం దోచుకు తినే బ్రాహ్మణ పరాన్నభుక్కులు.

ఇరవై మూడు వందల శతాబ్దాల లోతుకి పాతుకుపోయిన రాజదండం.

విచ్చు కత్తుల విన్యాసాలు

నెత్తుటి మడుగుల మధ్య జయకేతనాలు

రాజదండం పిడి మీద మారిపోయే రాజుల హస్తముద్రలు!

బౌద్ధాన్ని తరుముతున్న పుష్యామిత్రుడు

బౌద్ధుల్ని హింసిస్తున్న జలోకుడు.

నవ్వుముఖాల శ్రమణుల శిరస్సులు ఖండించే కాశ్మీర శైవులు.

మాది మాది ఈ దేశం.

మా మతానిది ఈ దేశం

తోడేళ్ళు కీచులాడుతున్నాయి, రక్కుకుంటున్నాయి, కొరుక్కుంటున్నాయి.

''ఆగండాగండి. అప్పడే అయిపోలేదు. ఇంకా తవ్వాలి'' అన్నాయి కొన్ని తోడేళ్ళు.

''అనాదిగా ఇక్కడ మేమే వున్నాం. మేమే పరిపాలించాం. ఇంక మీరెవరూ తవ్వడానికి వీల్లేదు' అన్నాడు పురోహితుడు; గణతంత్రాల నడ్డి విరగ్గొట్టిన రాజదండానికి అతుక్కుపోయి.

''ఎందుకు వీల్లేదు? పంతొమ్మిదో శతాబ్దాన్ని తవ్వారు. పదిహేడవ శతాబ్దాన్ని తవ్వారు. ఇరవై మూడు వందల సంవత్సరాల కింద వరకూ తవ్వారు. మా ఇష్టం. మేమూ తవ్వుతాం మా కొలత ప్రకారం. అదిగో! ఏదో కలగాపులగపు. వాసన వేస్తోంది కింది లోతుల్లోంచీ'' అని తవ్వడం మొదలుపెట్టాయి.

గుబగుబలాడే గుండెతో చూస్తూ నిలబడ్డాయి పురోహితుని చుట్టూ చేరిన తోడేళ్ళు.

xxx

"మేం! మేం! మేమూ పరిపాలించాం ఈ దేశాన్ని' అంటూ దొర్లుకొచ్చాయి పుర్రెలు, తవ్వుతున్న లోతుల్లోంచీ''

''ఎవరు? ఎవరు? మీరంతా ఎవరు?'' అంటూ ఆశ్చర్యంగా అడిగాయి అన్ని తోడేళ్ళు.

''మేం యవనులం, పహ్లవులం, మేం శకులం, మేం హూణులం. మేమూ రాజ్యాలు పరిపాలించాం ఇక్కడ'' అంటూ రణగొణ ధ్వనిగా అరిచారు.

''అయితే ఎక్కడ? మీ వంశాలూ, వారసులూ ఎక్కడ? మాలో ఎవరూ లేరే!''

''మేం ప్రత్యేకంగా లేం. మీమీ మతాలు పుచ్చుకుని మీలో కలిసిపోయాం.''

''మేం ఒప్పకోం. మాది ఆర్యుల రక్తం''

''మేమూ ఒప్పకోం. మాది మంగోలియన్ రక్తం'

''మాది ద్రావిడ. మాది టర్కీ'' అంటూ గాభరాగా అరిచారు.

''నిజమే. నిజమే కావచ్చు. నదులు పుట్టినప్పుడు వున్ననీళ్ళు మారకుండా అట్లే వుంటాయా? పక్క వైపుల నుంచీ ఎన్నో వాగులూ వంకలూ వచ్చి కలుస్తుంటే!"

"మేం ఒప్పకోం. ఒప్పకోం"

"మీరు ఒప్పకుంటేనేం? ఒప్పకోకపోతేనేం? మీరక్తం లోంచీ మా రక్తాన్ని వేరు చెయ్యలేరు కదా ఇప్పుడు' అన్నాయి పుర్రెలు.

"వీతో మాకేం పని. పొండి. పొండి' అంటూ ఆ పుర్రెల్ని వదిలేసి మరింత లోతులకురికారు.

xxx

నాలుగు వేల సంవత్సరాల లోతు

యోని శిలలు

చిత్రలిపి ఫలకాలు

సింధు నాగరికతా శిథిలాలు

ద్రావిడుల్ని దక్షిణానికి తరిమి కొట్టే ఆర్య సమూహాలు!

ఈదేశం మాది! మా జాతిది! అని కొన్ని తోడేళ్ళు అరవబోతుంటే హఠాత్తుగా ఒక మూలుగు శిథిలావశేషాల మధ్య.

''ఎవరక్కడ? ఎవరిదా మూల్గు?'' అని అడిగాయి.

''నేను నేను... దళ్యున్ని'' అంది ఒక పుర్రె.

''అంటే...?''

దాసున్ని. రాజులకూ సంపన్నులకూ బానిసని.

"సరే పక్కకు తొలగు. మేమింకా ముందుకు తవ్వాలనుకున్నాం ఈ సమాధిని" అన్నాయి నిర్లక్ష్యంగా తోడేళ్ళు.

''నాకు ఈ సమాధిలో స్థానం లేదా?!' అని అడిగింది మూలుగు

''నీకెందుకు స్థానం. బానిసవి''

బానిసనే! కానీ ఉన్నానున్నాను. ఇప్పటికీ వేనున్నాను. ధనవంతులకు ఊడిగం చేశాను. రాజుల తరపున యుద్ధాలు చేశాను. హరప్పాలో వున్నాను. ఆర్య సామ్రాజ్యాల్లో వున్నాను. మహంజొదారోలో దస్యుస్ని. మౌర్య పరిపాలనలో శూద్రున్ని.

భూమిని తిరగ్గొట్టి పంటలు పండించాను. కమ్మరిని, కుమ్మరిని, కంసాలిని, వడ్రంగిని. సమాజపు విశ్వరూపాన్ని.

మీతాజమహల్‌కు రాళ్ళు మోశాను. మీ గుళ్ళకు గోపురాలు కట్టాను. మీ చర్చీలకు పునాదులు తీసింది నేను!

ఉన్నానున్నాను. శివాజి సైన్యంలో ముస్లిం సిపా

---

## దీపావళి అరువు


ఇంటి పనిలో నిమగ్నమై వున్న రాజేశ్వరిని పిట్టగోడ వద్ద నుండి "అమ్మా రాజేశ్వరి" అంటూ ఆప్యాయంగా పిలిచింది పక్కింటి పార్వతమ్మ.

"ఏమిటి పిన్నిగారూ" వచ్చి అడిగింది రాజేశ్వరి.

"ఏం లేదమ్మా ఇంట్లో పిల్లలు ఒకటే గొడవ చేస్తున్నారు. రాత్రి మీ వారు తెచ్చిన దీపావళి సామాను నుండి ఓ డజను చిచ్చుబుడ్లు, ఓ డజను మతాబులు, ఓ డజను కాకరపువ్వొత్తులు అలాగే జొట్లు, టపాకాయలు, విష్ణుచక్రాలు, భూచక్రాలు, పాము బిళ్ళలు– ఊరికే వద్దులే తల్లీ– అరువుగానే ఇవ్వమ్మా.... మళ్ళీ వచ్చే దీపావళికి తప్పకుండా ఇస్తాను" అంది పార్వతమ్మ.

అంతే! మంత్రం వేసినట్టు మాయమయింది రాజేశ్వరి.

–పి.సీతారామయ్య




యుస్నై, ఔరంగజేబు కాల్బలంలో హిందూ సైనికున్నై యుద్ధాలుచేసింది నేను. రాజుల్ని వీరాధి వీరులుగా పేరు కెక్కించింది నేను!

"నాది ఒక మతం కాదు. ఒక జాతి కాదు. ఒక దేశం కాదు. నా చెమట తాగి వుష్టించినవే సకల కళలూ, సంస్కృతులూ! వున్నోమున్నాను. చెమట జీవనదిగా ప్రవహిస్తూనే వున్నాను" అంటూ పలవరిం చింది దళ్యుని వుర్రె.

''కాళ్ళ కింద చెప్పులా పడి వుండాల్సిన శూద్రుడు! అసలు వీడు మనిషి కూడా కాదు, పశువు, తరి మెయ్యండి వీన్ని" పందు ముసలి ముఖంలోంచీ వురోహితుని గద్దింపు!

"మన నాగరికత అంతా ఆ అల్లా అనుగ్రహం. కొట్టండి ఈ కాఫర్‌ని" పందు ముసలి ముఖంలోంచీ ముల్లా అరువు!

''మనిషికి జీవాన్ని ఇచ్చేది యెహోవా మాత్రమే! వీని ఉప్ప చెమట కాదు. వెట్టెయ్యండి ఈ అవి శ్వాసున్ని'' ముసలి వాని ముఖంలోంచీ ప్రీస్టు మహాశయుని సందేశం.

''నువ్వు రాజ్యాలు ఏలావా? రాజ్యాలు నిర్మిం చావా? జానెడు పొట్ట నింపుకోవడం కోసం పని చేసేమొద్దువి. లేదు. లేదు నీకిక్కడ స్థానం" ఆ గోరీలోంచే శ్రమ జీవిని వెట్టి వేసే పవిత్ర కార్యం లోమాత్రం అన్ని వర్గాల తోడేళ్ళు ఐకమత్యం ప్రదర్శించాయి.

XXX

దళ్యాన్ని అట్లా లాగి పారేశారో లేదో; చప్పన ఒక వెలుగు ప్రత్యక్షమైంది అతని స్థానంలో. మంత్రిం చినట్లు ఆగిపోయాయి తోడేళ్ళు. మను షులుగా మారిపోయారంతా.

ఆ ముసలి మనిషిలోంచీ–

ప్రీస్టు పారిపోయాడు.

ముల్లా పారిపోయాడు

వురోహితుడు పారిపోయాడు

అంతే!

ఆ పందు ముసలి వికృతంగా ఒక కేక పెట్టి పడిపోయాడు.

తిరిగి చెట్టెక్కిన భేతాళుని మాదిరి – మను షుల ముఖాల మీద బరువు బరువుగా వేలాడే చర్మపు ముడతల సంచీలుగా మారిపోయాడు.

''ఏమిటి? ఎక్కడి నుంచీ వస్తోంది ఈ వెలుగు" అని గుసగుస లాడారు వాళ్ళు; తమ ముఖం మీద ముడతల్ని గర్వంగా తడుముకుంటూ.

వెలుగు మాట్లాడింది – ''మీరు మతం అనే గుంపులో వున్నారు. నేను గుంపులో లేను. మని షిలో మాత్రమే వున్నాను.''

''ఇంతకూ నువ్వు ఆ పరంజ్యోతివేనా?'' అని ఆత్రంగా అడిగారు.

"ఆ! నిశ్చయంగా! నేనే మీ ఈశ్వరున్నీ, యోహా మనీ, అల్లాని కూడా!"

''అయితే నువ్వు తెల్ల రంగులో వుంటావన్న మాట!"

"అది మీ భ్రమ. నాకు రంగేమిటి?"

"మరి, ఈ ధవళకాంతీ?"

"అది ఒక రంగు కాదు. కృష్ణ వర్ణం, గౌర వర్ణం... మే మీ రంగులన్నీ కలబోస్తే వచ్చిన ధవళ వర్ణ తేజస్సు అది!"

"ఎంత సమ్మోహనకరంగా వుంది నీ వెలుగు! కానీ మా వైపు ప్రసరించడమే లేదు నీ వెలుగు. మా చుట్టూ అంధకారం ఇంకా అట్లే వుంది" అన్నారు.

"కాలావధులకు అతీతంగా వెలుగు ఎప్పుడూ ప్రసరిస్తూనే వుంది. కానీ అందుకోవడానికి ఇప్పుడు మీరు లేరు"

ఎందుకు లేమూ? ఇవిగో, ఈ కళ్ళూ,ముక్కూ చర్మమూ చెవులూ... సర్వేంద్రియాలతోనూ బతికే వున్నాం కదా!"

"కానీ ఏం లాభం? ఆ సర్వేంద్రియాలన్నీ నడి పించే ఒక ఆధారం లోపించింది మీలో"

"ఏమిటది?" అని అడిగారు ఆత్రంగా.

"ఇప్పుడు!! ఇప్పుడు!!!" అనేది.

'సర్వేంద్రియాలు పని చేయగలిగేదీ, అనుభ వించ గలిగేదీ 'ప్రస్తుతం' అనే ఆధారం మీద మాత్రమే! ఆ 'ప్రస్తుతం' లోపించిన తరువాత మీ కళ్ళు కళ్ళు కావు? గాజు గుడ్లు. మీరు మీరు కూడా కాదు. మీ యొక్క నీడలుమాత్రమే!

"గతాన్ని తవ్వుకొని మీ వంశ చరిత్రల్తో, అధికార వార సత్వాల్తో అహంకరించే మీకు ప్రస్తుతంలో చిందువేసే ప్రాణవంతపు వెలుగు అనుభవంలోకి రాలేదు.

గతం నుంచీ ఎన్ని జ్ఞాపకాలైనా తవ్వుకోవచ్చు. కానీ, ఆ గతం నుంచీ ఒక చిన్న ఇంద్రియానుభవం కూడా పొందలేరు. అట్లాంటి గతంలోనికి కూరుకు పోయిన మీదాకా ప్రసరించదు ఈ ప్రస్తుతపు వెలుగు

వాళ్ళ దృష్టి చలించి వెలుగు కూడా కదిలినట్లు కనిపించింది.

"ఎక్కడికి? ఎక్కడికి?'' అన్నారంతా గాభరాగా, ఆ వెలుగు చేయి దాటిపోతోంది కదా అన్నభ యంతో.

''భూత భవిష్యత్తుల్లేని నాకు పోవడానికి చోటెక్క డుంది? నేనెక్కడికీ పోను. ఉంటూ వుంటాను. అంతే"

"అదిగో అదిగో! ఎక్కడికో పోతున్నావు. వద్దు. వద్దు. పోవద్దు. నీ వెలుగుమాకు కావాలి. దూకుతాం. ఇదిగో ఇదిగో దూకేస్తున్నాం. నీ వెలుగులోకి" – అంతా ఆత్రంగా దూకేశారు.

ప్రస్తుతం నుండీ వాళ్ళ దృష్టి తొలగిన చోట గతం!

ఆ వెలుగు నుండీ వాళ్ళ చూపు మరలిన చోట ఒక చీకటి లోతు!

ఆ చరిత్ర చీకటి లోలోతుల్లో నెత్తు రోడుతూ రాలిపోయారు.

తన ఉనికిని గతంలో వెదుక్కొజూసిన అల్ప జ్ఞులు.

తెప్పలాంటి మతాన్ని నెత్తి మీద మోసకు తిరిగి ఉన్మాదులు.

వాళ్ళు తవ్వుకున్న గోతిలో వాళ్ళే ముగిసిపో యారు!